కార్మిక వ్యతిరేక యజమాని అనుకూల ప్రభుత్వ విధానాలకు తీవ్ర నిరసన తెలిపేందుకు ముఖర్జీకి ఈ అవకాశం ఇచ్చినందుకు ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి తీర్మానం తెలిపింది. 20 రోజులుగా 2 లక్షల 50 వేల మంది జూట్ కార్మికులు శాంతియుతంగా చట్టబద్ధంగా సమ్మెక్యాంగా సాగిస్తున్న సమ్మెపట్ల ఎడమపక్ష బెంగాల్ ప్రభుత్వం అనుసరించిన దాడులైన కర్కశంగా ఎదిరించాయి దానికి 144 వ సెక్షన్ విధించేట్టిన అన్ని సమస్యలను సిద్ధాంతపరమైన దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకోవడంలేదని తెలిపింది మిల్ ఏరియాలలో కార్మికులపై పంపిన వ్యతిరేక శక్తులు దాడులు ప్రేడ్ యూనియన్ కార్యకర్తల అరెస్టులు పోలీసుల వీరహంకారం విధ్వంస విధిగా సాగుతుందని తెలిపింది.

ఏహ్యమైన వైఖరి

కార్మికుల సమ్మె హక్కును అణచివేసి, జూట్ యజమానుల సంఘం ప్రయోజనాలను అనుగుణంగా వర్తించడానికి ముఖ్యమంత్రి సిద్ధార్థశంకర్ రే యత్నిస్తున్నారు. ఇది ఏహ్యమైనది. అంతేకాక కార్మికవర్గం ప్రజాతంత్ర హక్కులను రక్షిస్తామని ప్రతిజ్ఞబూనిన ప్రగతిశీల ప్రజాతంత్ర సంఘటన కార్యక్రమం సెక్షన్ 18 (సి) కు యిది పూర్తిగా విన్నమైనది" అని పృష్ఠం చేసింది.

ఏదేమైనా కావచ్చుగాక

జూట్ కార్మికుల వీరోచిత పోరాటంలో కమ్యూనిస్టుపార్టీ నాయకత్వపాత్ర ఎదుగుతోంది. ఏదేమైనా కావచ్చుగాక ఆ పాత్ర అలాగే కొనసాగుతుంది.

జూట్ ఉత్పత్తిదారులకు గ్యారంటీగల కనీస ధర ఇవ్వాలని జూట్ పరిశ్రమకు, ముడిజూట్ దిగుమతులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. అంతే కార్మికులు తమ తక్షణ డిమాండ్లకోసమేకాక జాతీయప్రయోజనాలకోసం పోరాడుతున్నారు ప్రగతిశీల ప్రజాతంత్ర భావాలుకలవారంతా ఈ న్యాయమైన పోరాటాన్ని అభినందించాలని ఆ తీర్మానం విజ్ఞప్తి చేసింది.

ప్రగతిశీల భావాలుగల కాంగ్రెసువారు, కాంగ్రెస్ పేరుకన్న ప్రజాతీకం కమ్యూనిస్టుపార్టీ వైఖరిని హర్షించి గతనవిప్రదేశ్ సమితి ఆలోచనను ఏకటించింది అన్ని ప్రజాసమస్యలపై సహకారమివ్వ గలమని వారికి హామీ యిచ్చింది.

మెంగల్తూరు సమితి మెంబర్ల కుమ్మలాటలు

ఎరువుల స్వాహా విషయంలో

నర్సాపురం, ఫిబ్రవరి 3

పశ్చిమ గోదావరిజిల్లా మెంగల్తూరు సమితిలో ఎరువుల స్వాహా విషయంలో సమితి మెంబర్ల మధ్య సాగుతున్న కుమ్మలాటలు ఎవరికి ఏనిముషాన ముప్పుతెస్తాయో నని అధికారులు భయపడుతున్నారు.

జనవరి 30న జరిగిన సమితి ఇడ్జెటు సమావేశంలో అందే రామారావు కొట్ల వెంకట శేషయ్య (దొరయ్య) ఖర్చులు తిరుగుబాటు చేసినట్లు తెలుస్తున్నది.

ఇటీవల జిల్లా మార్కెటింగ్ ఫెడరేషన్ అధ్యక్షుల తమవారికి అడిగినదే తడవుగా ఎరువులు దానాలుగా వచ్చినట్లు, అవి బహిరంగా బాహ్య మార్కెట్లకు అమ్మబడినట్లు ఆరోపిస్తున్నది.

సమితి ఇడ్జెట్ సమావేశంలో చూపించిన అల్పప్రదర్శన తమ విజయమైన బలంగా చూపించుకుంటూ కొందరు సమితి మెంబరు ఉద్యోగులను బెదరగొట్టి ఏవి చేయించుకోజూస్తున్నట్లు తెలుస్తున్నది.

ఈ కుమ్మలాటలకు ఎవరికి ఎవరు కీలుబొమ్మలు యీ ఎరువుల ఎంక్వైరీ సమయంలో రైతులను ఎరువులు క్రమంగా ఎంపికకావడానికి ఉపయోగిస్తే చాలా బాగుంటుందని ప్రజలు అనుకొంటున్నారు. (ప్ర ప్ర)

బంగ్లాదేశ్ కుఇస్లామిక్ శిఖరాగ్రసభ ఆహ్వానం

అమీన్‌కు ఘట్టో ఎదురణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2

ఇస్లామిక్ శిఖరాగ్రసభకు హాజరయేందుకు అక్కడగా ద్విపక్ష విభేదాలను బంగ్లాదేశ్ మరచిపోవాలని ఆశిస్తున్నట్లు పాక్ ప్రధాని భుట్టో తెలిపారు.

ఇస్లాం సోదరభావంతో విభేదాలు పరిష్కరించుకోవాలని ఉగాండా అధ్యక్షుడు అమిన్‌కు అయన సమాధానమిచ్చారని పాక్ రేడియో వెల్లడించింది.

బంగ్లాదేశ్‌తో సమస్యల పరిష్కారంపట్ల ఆసక్తితో ఉన్నామన్నారు బంగ్లా ప్రధాని ముజిబ్‌తో తన సమావేశం జరగగలదని ఆశిస్తున్నానన్నారు.

లాహోర్‌లో ఈనెల 22 న జరగనున్న ఈ సభకు రావలసిందిగా ఇస్లామిక్ సచివాలయం పరిపాలనాధికారి అయిన అబ్దుల్ కాదిర్ ఆదివారం ఢాకా వెళ్ళారని ఆ వర్గాలు తెలిపాయి.

అగ్నిగుండాలకు సాగర్ నీళ్ళు

హైదరాబాద్, ఫిబ్రవరి 2

అగ్నిగుండాల రాగి గనుల ప్రాజెక్టును 1973జూన్‌నాటికి సాగర్ నీళ్ళందించేందుకు ప్రయత్నిస్తామని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు శాసనసభలో చెప్పారు.

శ్రీ డి కృష్ణారెడ్డి సావధాన తీర్మానానికి సమాధానమిస్తూ అందువరకు నీటిని అగి పోకుండా వుండేందుకు డబ్బు కేటాయించడం జరుగుతుందన్నారు.

టార్‌బెలాలో సమ్మె చేస్తున్న కార్మికులపై పోలీసు కాల్పులు

ఇద్దరు మృతి

రావల్పిండి, ఫిబ్రవరి 2

ఇక్కడికి 110 కిలోమీటర్ల దూరంలో వున్న టార్‌బెలాలో గత 10 రోజులుగా సమ్మె చేస్తున్న కార్మికులతో పోలీసులు ఘర్షణకు పూనుకున్నారు. సుమారు 60 కోట్ల డాలర్ల ఖర్చుతో ఇర్రిగేషన్ కాలువలో నిర్మిస్తున్న డామ్ పని కార్మికుల సమ్మె పలితంగా నిలిచిపోయిందని జంగ్ అనే ఉరూ వార్తాపత్రిక ఒకటి నేడు తెలియజేసింది.

ఆ ఘర్షణలో యిద్దరు కార్మికులు మరణించినట్లు ఆ పత్రిక తెలిపింది.

సమ్మె చేస్తున్న కార్మికులపై పోలీసులు కాల్పులు జరపగా ఆ యిద్దరు కార్మికులు గాయపడినట్లు, తర్వాత వారు మరణించినట్లు తెలిపింది. పోలీసులు మొదట బాష్పవాయువు ప్రయోగించినట్లు సమ్మెదారులు ఎదురు కాల్పులు జరపడంతో పోలీసులు తిరిగి కాల్పులకు దిగవలసి వచ్చిందని ఆ పత్రిక తెలిపింది.

ఈ సందర్భంగా పోలీసులు 80 మంది కార్మికులను అరెస్టు చేశారు.

కరాచీవద్ద గ్రీక్ నౌక అధికార్ల నిర్బంధం

పాలస్తీనా ఖైదీల విడుదలకు డిమాండ్

కరాచీ, ఫిబ్రవరి 2

కరాచీవద్ద గ్రీకు నౌకలో ఇద్దరు అధికార్లను నేడు ముగ్గురు వ్యక్తులు నిర్బంధించారు.

గ్రీస్‌లో మరణశిక్ష విధించబడిన ఇద్దరు పాలస్తీనా వారిని 24 గంటల్లో విడుదల చేయకపోతే నౌకను పేల్చివేస్తామని వారు బెదిరించారు.

తమ డిమాండ్లను తెలుపుతూ గ్రీస్ ప్రభుత్వానికి ఎంపిలనిచ్చినదిగా పాక్‌ను వారొక లిఖితపూర్వక ఎత్తలో కోరినట్లు ఎక్స్‌ప్రెస్ వార్తా సంస్థ తెలిపింది.

గ్రీస్ నౌక ఓరియ సాయంత్రం 4.30 గంటలకు యిద్దరు సాయుధులు ప్రవేశించి కెప్టెన్ చీఫ్ ఆఫీసర్ రీఫ్ ఇంజనీర్లను నిర్బంధించారు. కెప్టెన్‌కు గుండెజబ్బు ఉన్నదని తెలిసి వదిలేశారు.

గత పేపర్లో ఎథెన్స్ విలేకరి యిచ్చిన సమాచారంలో నలుగురు అమెరికన్లను ఒక ఆస్ట్రేలియన్‌ను బంధించినందుకు ఇదరు ఉగ్రవాదులు గ్రీక్ ప్రభుత్వం జనవరి 21న మరణశిక్ష విధించింది.

గ్రీక్ నౌకలో 33 మంది సిబ్బంది ఎక్కువున్నారు.

అసలు విషయం ఎంతమేరకు కారణాలు తెలిసినవో వారికి కూడా ఈ మిగతాయింపు వర్తిస్తుంది.

నిక్సన్‌పై విచారణ సంఘానికి విస్తృత అధికారాలు

వాషింగ్టన్, ఫిబ్రవరి 2

అధ్యక్షుడు నిక్సన్‌ను అభిశంసించే విషయమై దర్యాప్తు జరిపేందుకు విస్తృతాధికారాలు గల ప్రత్యేక న్యాయవిచారణ కమిటీ చేసిన తీర్మానాన్ని హౌస్ మెంబర్లు రిపబ్లికన్ నాయకులు దాన్‌రోడ్స్ నిన్న ఆమోదించారు.

ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని అధ్యక్షుడు నిక్సన్ అభిశంసనకు దర్యాప్తులకు పార్లమెంటు కొనసాగించాలని సెనెటర్ మైక్‌మాన్స్‌ఫీల్డ్ నిన్న ఒక పెలిబిషన్ ప్రసంగంలో అన్నారు.

విజయవాడ వద్ద ఒకరి హత్య రు. 4 వేల కొసం ?

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఫిబ్రవరి 2

విజయవాడ పమీపంలో డబ్బుకోసం ఒక వ్యక్తిని హత్యచేసిన ఘటన నిన్న వెలుగులోకొచ్చింది.

రామనపాడు, విజయవాడ రైల్వేస్టేషన్ పక్కన క్యాలింగ్ మధ్య రైల్వేమార్గం క్రింద గల ఒక వ్యక్తి మృతదేహం వుండటాన్ని రైల్వే పోలీసులు గమనించి 41 వ గమనించారు. అతని తల బద్దలయి వుండటంతో స్థానిక పోలీసులకు కేసు అప్పగించారు.

తన భర్త శ్రీ అనంతరామయ్య గత నెల 21 వ తేదీ నుండి కన్పించటంలేదని కృష్ణలంకకు చెందిన శ్రీమతి లాలా రి సరోజిని గత నెల 30వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేశారు. లారీ డ్రైవర్లు కొనటానికి 4 వేలు తీసుకువెళ్ళారని ఆమె తెలిపారు.

అనంతరామయ్య యింటినుండి వెళ్ళినపుడు ధరించిన వస్త్రాలు రైలు మార్గం క్రింద కన్పించిన హతుని వస్త్రాలు ఒకే విధంగా వుండటంతో డబ్బుకొసం అనంతరామయ్యను తలమీద బండరాయితో మోది చంపి వుండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. కృష్ణమూర్తి దర్యాప్తు చేస్తున్నారు.

ధాన్య సేకరణలో తక్కువ రేటు

శాసనమండలిలో కాంగ్రెస్ సభ్యుని విమర్శ

హైదరాబాద్, ఫిబ్రవరి 2

ధాన్య సేకరణకు ప్రభుత్వం నిర్ణయించిన రేటుకన్నా తక్కువ చెల్లిస్తున్నట్లుగా తెలియచేస్తూ శాసనమండలిలో నేడు కాంగ్రెస్ సభ్యులు శ్రీ నర్సిరెడ్డి ఒక పావదాన తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

ధాన్య సేకరణకు ప్రభుత్వంచే నిర్ణయించబడిన రేటుకన్నా (మార్కెట్ రేటు తక్కువగా వుండటమేకాక రైతులు చెల్లించే ధాన్యానికి నాణ్యత తక్కువ పేరుతో నిర్ణయించిన రేటుకన్నా మహాబూబ్ నగర్‌జిల్లాలో తక్కువగా చెల్లిస్తున్నట్లు అయన తెలిపారు.

పౌర సరఫరాల మంత్రి శ్రీ జల్లా సుబ్బారాయుడు సమాధానమిస్తూ నిర్దిష్ట సూచనలను ప్రభుత్వ దృష్టికి తెస్తే తర్వాత తీసుకుంటామని హామీ యిచ్చారు.

శ్రీ నర్సిరెడ్డి(కాం) సర్వసాధారణంగా 90 శాతం రైతులు తెచ్చే వరుసువుందికి కాదని ఎకరాలు తగ్గిన రేటు చెల్లిస్తున్నారు రశీదులలో మాత్రం ఏమి వ్రాయటంలేదు

మంత్రి ఎడ్ కార్పొరేషన్ మూడవ లాంటెక్సు ఎజెండ్లకు పరీక్ష చేసే అధికారం లేదు కార్పొరేషన్ ధాన్యాన్ని కొన్ని తరగతులుగా నిర్ణయించింది

శ్రీ యరి యస్ రాజు (జన) - రశీదులలో తగ్గించిన రేటు చూపించకుండా చెల్లింపులు తక్కువచేస్తున్నారు ధాన్యాలిచ్చిన్న అవసరంగా చెల్లిస్తున్నారు తెలంగాణా కిచిడి సాంబార్లను సుపీరియర్ వెరైటీలో కొనకుండా పైన 'వెరైటీలో చేర్చి అన్యాయం చేస్తున్నారు

మంత్రి గింజల తరగతులను ఎవరి మీదనో ఆధారపడి నిర్ణయించలేదు

5 రాష్ట్రాలకు కేంద్రం విజ్ఞప్తి

కలకత్తా, ఫిబ్రవరి 2

దేశంలో ఎరువుల కొరతను అధిగమించేందుకు పెద్ద పెద్ద నగరాలలో గల చెత్తను కంపోస్టు ఎరువుగా మార్చే ఫ్యాక్టరీలను నెలకొల్పవలసిందిగా కేంద్రం అయిదు రాష్ట్ర ప్రభుత్వాలను కోరినట్లు భారత ఎరువుల కమిషనర్ శ్రీ యస్. బాబూజా నేడిక్కడ చెప్పారు.

కలకత్తా బొంబాయి, మద్రాసు ఢిల్లీ, కాన్పూర్‌లలో యిటువంటి అవకాశ ముందని ఆయనన్నారు.

ఈ ఫ్యాక్టరీలు నెలకొల్పటాని కయే వ్యయంలో కేంద్రం 33 శాతాన్ని భరిస్తుందని ఒక్కొ ఫ్యాక్టరీ స్థాపనకు దు 40 లక్షలు ఖర్చవుతుందని ఆయన తెలిపారు.

పాక్ వైమానికదళ ఆఫీసర్లకు శిక్షలు

ఇస్లామాబాద్, ఫిబ్రవరి 1

పాకిస్తాన్ ప్రభుత్వాన్ని బలవంతం ద్వారా కూలదోసేందుకు కుట్ర జరిపారనే ఆరోపణపై పాకిస్తాన్ వైమానిక దళానికి చెందిన నలుగురు ఆఫీసర్లకు ఐదు సంవత్సరాలముండి 14 సంవత్సరాలవరకు జైలుశిక్ష విధించబడింది.

వాయుసేన పరిహద్దు రాష్ట్ర రాజధాని పెషావర్‌లో జరిగిన సైనిక న్యాయస్థానంలో మరో కొయ్యిదిమంది నిందితులను విడుదల చేశారు.

ఇక్కడికి 80 కిలోమీటర్ల దూరంలో వున్న ఎటాక్ కోర్టువద్ద 21 మంది సైనిక అధికార్లపై అనే ఆరోపణలపై జరుపుకున్న విచారణలో తిర్పు వచ్చేవరకు కేసునుండి పై ఆఫీసర్ల ఎదురులను ధృవీకరించకుండా విలుపుచేస్తారు.

సర్వీసుల నుండి ఢిల్లీ డాక్టర్ల తొలగింపు

సమ్మె కొనసాగింపుపై డాక్టర్ల కృతనిశ్చయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2

న్యూఢిల్లీలో సమ్మె చేస్తున్న 28 మంది డాక్టర్లకు మంచి హౌస్ సర్జన్లను కేంద్ర ప్రభుత్వం నేడు తొలగించింది.

వారివద్దనుండి స్కాలర్‌షిప్ మొత్తాలను తిరిగి రాబట్టేందుకు చట్టబద్ధమైన చర్యలు కూడా ప్రారంభించింది తొలగింపబడిన వారు 5 ఆస్పత్రులలో ఉన్నారు.

దీనుకాక ఢిల్లీ పోస్టు గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్‌లోని 10 మంది జవహర్‌లాల్ నెహ్రూ ఇన్‌స్టిట్యూట్‌లోని 10 మంది జూనియర్ డాక్టర్లను కూడా తొలగించమన్నామని ఆరోగ్యశాఖ ప్రతినిధి చెప్పారు.

ప్రభుత్వ నిర్ణయాన్ని డాక్టర్లు భాధపడ చేయలేదు డిమాండ్లను పూర్తిగా అంగీకరించి తొలగింపు ఉత్తర్వులన్ని ఉపసంహరించేవరకూ సమ్మె కొనసాగిస్తామని ఢిల్లీ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ నేడు పునరుద్ఘాటించింది.

ఇలా వుండగా ఢిల్లీలో సమ్మె పాగుతున్న ఆస్పత్రులలో కొత్త హౌస్ సర్జన్లను రిక్రూట్ చేసుకునేందుకు ఆరోగ్య సర్వీసుల డైరెక్టర్ జనరల్ యత్నాలు ప్రారంభించారు.

నిరేన్ ఘోష్ అరెస్టు

కలకత్తా, ఫిబ్రవరి 2

బారక్‌పూర్ సబ్‌డివిజన్ జైల్‌గేట్‌లో జూట్‌మిల్ వద్ద విపేధాళ్లను రెచ్చగొట్టినందున సి.పి.ఐ. కార్యదర్శి శ్రీ నిరేన్ ఘోష్ (ఎం పి)తో సహా 4 మంది నేడుఅరెస్టయ్యారు.

ఈ అరెస్టును సి.పి.ఐ. రాష్ట్ర కమిటీ ఖండించింది. ఇలా ఉండగా ఈ సమస్యపై 13 మంది ప్రతిపక్ష పార్లమెంటు సభ్యులు రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి టెలిగ్రాం యిచ్చారు ఈవిషయంలో కేంద్రంజోక్యం పరిగణ వర్తించడంలేదని త్వరలోనే పంచ్చాదింపుల ద్వారా పరిష్కారానికి కోశ్యం చేసుకోవాలని కోరారు.

శ్రీయుతులు ఇంద్రజిత్‌గుప్తా, తర్కాబ్ రాయ్ హిరేన్ ముఖర్జీ (కమ్యూనిస్టు) జ్యోతిర్మయిబాసు నిరేన్ ఘోష్, సమర్ ముఖర్జీ త్రిదిప్ చౌదరీ (ఆర్ ఎస్ పి) ప్రభృతులు ఈ టెలిగ్రాం యిచ్చారు

కరుణానిధి బెదరింపు

మద్రాసు, ఫిబ్రవరి 2

రాష్ట్రానికు స్వయంప్రతిపత్తి విధ్యాలన్న డిమాండ్లను తిరస్కరించి దానికి చేస్తాటు రంగు పులుమటం దేశం ముక్కలు ముక్కలుగా అయ్యేందుకు దారితీస్తుందని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నేడిక్కడ బెదరించారు.

అదనపు పన్నుల బిల్లుల ఆమోదం

శాసన మండలిలో

హైదరాబాద్, ఫిబ్రవరి

శాసనసభ ఆమోదించిన అమ్మకంపన్ను పన్నుల బిల్లులను రెండింటిని శాసనమండలి వేదుపేరుగా పరిశీలించి మూజాణి ఓటుతో ఆమోదించింది

బిల్లులను అర్థిక మంత్రి శ్రీ రామకృష్ణారెడ్డి ప్రతిపాదించారు

కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ వై కృష్ణారావు రెండవ బిల్లుపై ప్రసంగిస్తూ యీ పన్నులవల్ల యిదివరకటి పోలిస్తే ఆ వస్తువులపై మూడింతలు పన్ను పెరుగుతున్నదని దాని సామాన్య ప్రజలపై భారం మరి పెరిగి అపరిమితమైన వేతనాలు పొందుతున్న సామాన్య ప్రజల కొనుగోలు శక్తి తగ్గించివేస్తుందని, జీవితస్థాయిని కృంగదీస్తుందని విమర్శించారు

విద్యుత్, చిరకవండు పన్ను ఉపసంహరణ మొదలయిన వాటన్నిటి పన్నులు వేగరని విమర్శించారు ప్రతి పన్నులు చేయడానికి బిల్లులు విధిగా వస్తువులపై పరోక్ష పన్నులు పెంచివేస్తున్నారు వ్యాపారం దెబ్బతినేవని, పన్ను 25 వేలకు పెంచడం మంచిదేనని, పన్ను కమ్యూనిస్టు పక్షులు యీ విషయాలు మాచిందగా యిస్తారు అనులవరకు స్వీకరిస్తాయి అయితే అన్నటి 10 వేల రూపాయలు యిస్తారు రూపాయ విలువతగ్గి 25 వేల్రూపాయలు వుంటున్నాయి.

తర్వాత పాల్గొన్న శ్రీ యజ్ఞ నారాయణ అనవసర పన్నులవల్ల మొత్తం రాష్ట్రంలో జనాభాపై పగలున తలపరికి రూపాయల అదనపు భారం పడుతుందన్నారు.

కాంగ్రెసు పక్షుడు శ్రీకృష్ణ మోహన్ రోయ్‌యిదు మాట్లాడుతూ కొన్ని పరిశ్రమలపై పన్ను వేయడం సమర్థనీయం అన్నారు

కొన్ని మినహాయింపులపై ప్రభుత్వ పరిశీలన

అర్థిక మంత్రి శ్రీ రామకృష్ణారెడ్డి సమాధానం చెప్తూ కొన్ని పరిశ్రమలు, పన్నుమినహాయింపులు కలిగిన పన్నులు వేయలేదని విమర్శించారు. ఈ తరహా పన్నులు వేయడం ఉద్దేశం ఉద్యోగులు ఆర్థికపరిస్థితి మెరుగుపడేందుకు అని సమాధానమిచ్చారు. అనంతరం బిల్లులను సభ ఆమోదించింది.

మొదటి బిల్లును శ్రీ యజ్ఞనారాయణ ప్రతిపాదించిన ఒక చిన్న సవరణను మూజాణి ఓటుతో సభ తిరస్కరించింది

శాంతిమండలంగా హిందూ మహాసముద్రం

ఈనెల 10 లోగా సభలకు

శ్రీ రాఘవయ్య పిలుపు

విజయవాడ, ఫిబ్రవరి

హిందూ మహాసముద్రాన్ని శాంతిమండలంగా ప్రకటించాలని ఈ నెల 10 లోగా హిందూ మహాసముద్ర దినం జరపాలని ప్రదేశ్ శాంతి సంఘీభావ సంఘం కార్యదర్శి శ్రీ వి. వి రాఘవయ్య నేడిక్కడ పిలుపిచ్చారు

ప్రజా సంఘాలు దేశభక్తియుత సంఘాలతో కలసి శాంతి సంఘీభావ సంఘాలు పరిశ్రమ సోషియల్ సాంస్కృతిక సంఘాలు సభలు సమావేశాలు జరపి ప్రజాభిప్రాయాన్ని ప్రదర్శించాలని విజ్ఞప్తి చేశారు

హిందూ మహాసముద్రంలో సామ్రాజ్యవాదుల నావికాదళ స్థావరాలు, యుద్ధనౌకల సంతతసంచార అయన తీవ్ర అందోళన వ్యక్తం చేశారు భారత ఇరుగు పొరుగు దేశాల స్వాతంత్ర్య సార్వభౌమాధికారాలకు యిది ప్రమాదకరమన్నారు

ఐక్య సంఘటన పభుత్వానికి సమాదమట శ్రీ ఆంటోనీ ధోరణి

కొచ్చిన్, ఫిబ్రవరి

కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ప్రభుత్వాన్ని కొనసాగించడంవల్ల ఐక్యసంఘటన సుస్థిరతకు ప్రమాదం ఏర్పడుతుందని కేరళ ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షుడు ఎ కె ఆంటోనీ ఐక్యసంఘటన భాగస్వామ్య పార్టీలు అయిన కమ్యూనిస్టుపార్టీ ముస్లిం లీగుల నుద్దేశించి అన్నారు

మంత్

ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ

వేలము నోటీసు

అటవీఫలసాయముల వేలము

చిత్తూరు ఎడమ విభాగములోని ఎడమ వేపు జిల్లాలు, బంగారూపు, మదనపల్లె చిత్తూరు పెద్దిరేలులోని కడ్డిపాపుల వంపనేసు రేంజిలోని రేలచెర్లను చిత్తూరు పెద్దు డివిజనులోని 'జాగ్రాఫీ' కన్జర్వేటు 1974-75 వ సం॥ మురకు చిత్తూరు జిల్లా పరిషదు విభాగము అటవీశాఖాధికారిచేతని వారిచే నియమింపబడిన వారిచేగాని చిత్తూరు ఎడమ విభాగము అధికారులచేగాని 12-2-74 వ తేదీ ఉదయం 11 గంటలకు వేలము ప్రారంభింపబడును. వేలము నొక్కి యిడు నిబంధనలు చిత్తూరు ఎడమర విభాగము అటవీశాఖాధికారి వద్దనుండి పొంద వచ్చును.

అన్వర్ హుస్సేన్
అటవీశాఖాధికారి
చిత్తూరు ఎడమర విభాగము
చిత్తూరు

ఆంధ్రప్రదేశ్ : అటవీశాఖ

అటవీసంపదఅమ్మకం

1974-75 వ సంవత్సరము గిద్దలూరు పారెస్టు డివిజనులోని గిద్దలూరు, నంద్యాల, కర్నూలు, మార్కాపురం, గుంటూరు, పల్లె, ఎర్రగొండపాలెం రేంజిలలో గల టేకు, సాల్, ఫుల్, వంటచెరకు, తంగేడు, రెలచెర్కు, మామిడి మొదలైన గల కూపులు 27-2-1974 వ తేదీ ఉదయము 11 గంటల నుండి గిద్దలూరు, డివిజనల్ పారెస్టు ఆఫీసు ఆవరణములో గిద్దలూరు డివిజనల్ పారెస్టు ఆఫీసరు వారిచే గాని, వారి ప్రతినిధిచే గాని వేలము చేయబడునని ఇందుమూలముగా తెలియచేయబడుతుంది.

వేలము షరతులు మరియు కూపుల జాబితా గిద్దలూరు డివిజనల్ పారెస్టు ఆఫీసు నందు గాని, చిత్తూరు ఎడమర విభాగము అటవీశాఖాధికారి వద్దనుండి పొంద వచ్చును.

(సం) యస్ చంద్రపాల్
డివిజనల్ పారెస్టు ఆఫీసరు
గిద్దలూరు

ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లోనికి రిక్రూట్‌మెంట్

ఎలక్ట్రికల్ & నాన్ మెకానికల్ (గ్రూపు-I) ఇతర టెక్నికల్ ట్రేడులు (గ్రూపు II) మరియు నాన్ టెక్నికల్ ట్రేడ్స్ (గ్రూపు III నుండి V) లోనికి ఎయిర్‌మెన్‌గా తగిన పురుష అభ్యర్థులను ఎన్నిక చేసికొనుటకై రిక్రూట్ మెంటు కార్యక్రమం షెడ్యూలు ఈ క్రింద నీయబడినది.

తేదీ	కాలము	పెట్టు మరియు ఇంటర్వ్యూ జరుగుచోటు
11-2-74 సోమవారం & 12-2-74 సోమవారం	08-00 గం 0-800 గం	ఎయిర్‌పోర్టు రిక్రూటింగ్ ఆఫీస్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్, బేగంపేట బ్రాంచ్ సికింద్రాబాద్ పక్కన హైదరాబాద్-500016 (ఆంధ్ర)

అర్హతలు. (ఎ) ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు మాత్రమే అయివుండాలి.

(బి) వయస్సు (1) గ్రూపు I అభ్యర్థులు 14-8-51 మరియు 14-2-56 మధ్య జన్మించిన వారే అర్హులు

II) గ్రూపు II నుండి V - 14-8-54 14-8-58 మధ్యవుట్టిన అభ్యర్థులే అర్హులు

(సి) విద్యార్హతలు (1) ఎలక్ట్రికల్ మరియు నాన్ టెక్నికల్ గ్రూపు I : రాష్ట్ర పాలిటెక్నిక్ నుండి కనీసం 2½ తరగతి డిప్లొమా లేదా ఐ టి ఐ నుండి కేంద్రప్రభుత్వంక్రింద నమోదైన వర్కర్స్ వర్క్‌షాపులలోనికి భారత ప్రభుత్వంచేత రిక్రూట్ చేసుకొనుటకు గుర్తించబడిన 2 వ తరగతి నేషనల్ అప్రెంటిస్‌షిప్‌కోర్సు సర్టిఫికేటు డిప్లొమా సర్టిఫికేటు లేదా ఇది మాత్రమే అయి వుండాలి

(II) రాడార్ మెకానిక్స్ (గ్రూపు I ఎలక్ట్రానిక్స్ ఒక వత్తిడిగా చెలికమ్యూనికేషన్/రేడియో / ఎలక్ట్రానిక్స్ / ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా లేదా రేడియో ఇంజనీరింగ్ యొక్క బ్రిటిష్ ఇన్‌స్టిట్యూట్ ఇంటర్మీడియెట్ ఎగ్జామినేషన్ గ్రాడ్యుయేట్ సిస్ లేదా టెలి కమ్యూనికేషన్ ఇంజనీర్ (ఇండియా)యొక్క గ్రాడ్యుయేట్ సిస్ ఇంటర్మీడియెట్ పరీక్ష

(III) ఇతర టెక్నికల్ ట్రేడ్‌లు మరియు నాన్ టెక్నికల్ ట్రేడ్స్: [illegible] టెక్నికల్ ట్రేడ్‌లకు ఏజిక్స్ కెమిస్ట్రీ, [illegible] గ్రూపు సబ్జెక్టులుగా [illegible] అన్ని ట్రేడ్‌లకు ఇంగ్లీషులో హాఫ్ లాగ్ [illegible]

(iv) [illegible] (i) [illegible] 167.16 సెం మీ (5'6") [illegible] 152.40 సెం మీ (5') (ii) బరువు 47.87 కి గ్రా (105పౌ) (iii) ఛాతీ 76.20 సెం మీ (30") గాలి పీల్చినపుడు 81.28 సెం మీ (32") దూపు వికసిత మరియు మామూలు ఆరోగ్యము పరిస్థితిలో వుండాలి. చెవులు పరిశుభ్రంగా వుండాలి.

జీతము మరియు అలవెన్సు :

క్షణ కాలములో	క్షణ తర్వాత
గ్రూపు I : మొత్తం నెలకు రు 203/- గ్రూపు II నుండి V మొత్తం నెలకు రు 150/- మరియు రు 138/- మధ్య (ట్రేడ్ మరియు నిర్ణయించిన గ్రూపు మీద ఆధారపడి)	బేసిక్ పే మరియు అలవెన్సులకు రు 280/- మాస్టర్ వారెంట్ ఆఫీసర్ రాంక్ వరకు ప్రమోషన్ వచ్చిన తరువాత నెలకు రు 513/- బేసిక్ పే & అలవెన్సు నెలకు రు 170/- మరియు రు 210/- మధ్య ఉండుంది మాస్టర్ వారెంట్ ఆఫీసర్ రాంక్ వరకు ప్రమోషన్ వచ్చిన తరువాత నెలకు రు 410/- మరియు రు 488/- వరకు (ట్రేడు మరియు నిర్ణయించిన గ్రూపుమీద ఆధారపడి)

పై వాటికి అదనంగా అన్ని గ్రూపుల అభ్యర్థులకు ఉచిత భోజనం; వసతి, బట్టలు మొదలగునవి ఏర్పాటు చేయబడును

సర్వీసు షరతులు, నిబంధనలు 55 సంవత్సరముల వయస్సువరకు పొడిగింపబడునట్లు 8 సంవత్సరముల రిజర్వు సర్వీసులో 10 సం॥ములు రెగ్యులర్ సర్వీసు పెంపు సౌకర్యాలు ఉచిత రైల్వేవారంటు మరియు ఇతర ప్రయాణ కన్సెషన్‌లతో సర్వీసులో వసంతానుసరించి 60రోజులు సాంవత్సరిక 30 రోజులు కాజువల్ లీవులు కావలసిన సర్టిఫికెట్లు (ఎ) ఒరిజినల్ లోడ్డు ఆఫ్ ఎడ్యుకేషన్ (మెట్రిక్/ఎస్ ఎస్ సి /ఎస్ ఎస్ ఎల్ సి /హైస్కూల్ సర్టిఫికెట్ మరియు మార్కుల షీటు/సెమోరాండం ఆఫ్ మార్క్సు ప్రొవిజనల్ సర్టిఫికెట్లు మరియు ట్రాన్సుఫర్ సర్టిఫికెట్లు అంగీకరించబడవు

(బి) ఐ టి ఐ అభ్యర్థులకు ఒరిజినల్ డిప్లొమా సర్టిఫికెట్లు/నేషనల్ అప్రెంటిస్ షిప్ సర్టిఫికెట్లు లేక

బ్రిటిష్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రేడియో ఇంజనీరింగ్ యొక్క గ్రాడ్యుయేట్ సిస్ ఇంటర్మీడియెట్ పరీక్ష పాసైన ఒరిజినల్ సర్టిఫికెట్లు లేక

టెలి కమ్యూనికేషన్ ఇంజనీర్స్ (ఇండియా) యొక్క గ్రాడ్యుయేట్స్ ఇంటర్మీడియేట్ పరీక్ష పాసైన ఒరిజినల్ సర్టిఫికెట్లు

(సి) ఆరు మాసములలో గెజిటెడ్ ఆఫీసరు/హెడ్మాస్టరు/ప్రిన్సిపాల్‌చే సంతకము చేయబడిన నడవడిక సర్టిఫికెట్లు

(డి) ఆంధ్రప్రదేశ్ కాకుండా యితర రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు దిగువ సర్టిఫికెట్లు దాఖలు చేయాలి (1) తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్నట్లయితే వారు పనిచేసే ఆఫీసు, యూనిట్ అధికారినుండి తత్సంబంధమైన సర్టిఫికెట్లు (II) శాశ్వతంగా ఆంధ్రప్రదేశ్‌లో స్థిరపడినట్లు డిస్ట్రిక్ట్ మజిస్ట్రేటు నుండి తత్సంబంధమైన సర్టిఫికెట్లు.

నోటు ఒకసారి హాజరై విడుదలకాని అభ్యర్థులు మరల పెట్టు లేదు నుండి మూడు నెలలు పూర్తి అయిన తర్వాతనే తిరిగి హాజరుకావచ్చును

వెలక్షను రిక్రూటింగ్ ఆఫీసులో నిర్వహించబడును ఎవిధ పెట్టులను అతిను చూచిన నైపుణ్యాన్నిబట్టి యిది క్రోడీకరించబడును రిక్రూటింగ్ ప్రదేశములో అప్రోవియేట్ పెట్టులు మరియు మెడికల్ పరీక్షలు 6 రోజుల నుండి 8 రోజుల పాటు కొనసాగించబడును పరీక్షలు వ్రాయడానికి పెన్నులు పెన్సిళ్ళు తెచ్చుకోవాలి లంచ్/టిఫిన్‌కూడ తెచ్చుకోవాలి భోజన వసతి ఏర్పాట్లు స్వయంగా చూచుకోవాలి మొదటి రోజున అంగీకరించబడిన అభ్యర్థి మాత్రమే తర్వాతి రోజులలో పని చేయబడును

మాతృభూమి సేవలో మంచిపేరు సంపాదించుకొనేటందుకు ఎయిర్‌ఫోర్స్‌లో చేరండి

davp 682 (530)/74

గిరిజనులకు పునరావాసం కల్పించవలసిందిగా విజ్ఞప్తి

విశాఖజిల్లా కలెక్టరుకు మెమొరాండం

విశాఖపట్నం, ఫిబ్రవరి 1

విశాఖజిల్లాలోని గిరిజనులు మామూలు యిచ్చుకందార్లా, వ్యవసాయపు పైనపుగా వారిని కల్పించవలసిందిగాను మామూలు పూరిమిమ్మ వసలిసిగాను, గిరిజనుల తమ స్వాధీనాలో వెలుగు చెట్లనుండి కల్లుగీసుకోవాలికి అనుమతించవలసిందిగాను కోరుతూ జనవరి 19 వ తేదీన జిల్లా కలెక్టరుకు జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ కె. సుబ్రహ్మణ్యం, గిరిజన నాయకులు శ్రీ మేకా సూరిబాబు నాయకత్వంక్రింద వినతిని, కొయ్యూరు తదితర ప్రాంతాలనుండిన సుమారు 50 మంది గిరిజనులాయనదారంతెచ్చి మెమొరాండం సమర్పించారు.

మెమొరాండంలో క్రింది అంశాలు తెలిపారు

ఎంతో సంవత్సరంలో కేవలం మూడు నాలుగు నెలలు మాత్రమే గిరిజనులు పండించుకున్న తమకు పార్టెలు తప్ప తిండికి సరిపోవు. ఈ పరిస్థితి వల్ల కొండపోడు పంటలు పండించుకుంటూ వారికి ఎనులు వుండవు వారు పరిశ్రమించుకున్న పార్టెలు ఉత్పత్తులను కూడా తక్కువ రేట్లకు గిరిజన కార్పొరేషన్ కే అమ్మాలి పోలు వ్యవసాయం చెయ్యడానికి వీరికి అనుమతించడం ఇప్పటికే స్థిరపడి పాలకులైన పూరుపాలుచేయబడుతున్న గిరిజన రైతులను పార్టెలు దిన్నామెంటు వేదింపులకు అందోళన ఎజెన్సీ ప్రాంతాన్ని సర్వేచేసిన గిరిజనేతర ప్రజలు మాత్రమే అయినందువల్ల అబ్జి పొందుతున్నారు ఎక్కువ పానంగా గిరిజనులు పార్టెలు బంజర్లకు వస్తాలు యివ్వడంలేదు

ఇంతేకాక, గిరిజనులు తాచీ జీలుగు కల్లు గీసుకుని కొంతకాలం దాని పై జీవిస్తారు ఆ చెట్లనుకూడా ప్రభుత్వం పాడు పెట్టడంవల్ల చెట్ల యజమానులు కూడా వాటివలన లబ్ధిలేకుండా పోతోంది గత మూడుసంవత్సరాలుగా అనావృష్టి ఏర్పడి నప్పటికీ కొద్దిపాటి భూములున్న గిరిజనులు కూడా అధికాలు ఎన్నులు, రుణాలు పంపంతంగా వసూలు చేస్తున్నారు

పైన తెలిపిన సమస్యలను సెంబంధించి పరిష్కరించి సరిగా ప్రతినిధివర్గం కలెక్టరును విజ్ఞప్తి చేయగా, గిరిజనులకు అవసరమైన సహాయం చేస్తానని కేంద్ర ప్రభుత్వం తంపెట్టిన కాఫీ తోటల పెంపకం పథకంలో అధిక సంఖ్యాకులకు ఉపాధి కల్పించబడుతుందని కలెక్టరు ఆశాభావం వ్యక్తంచేశారు

ఆళ్లపాడు చెరువు మరమ్మతుకు

జిల్లా కలెక్టరు హామీ

అమ్మంగి, ఫిబ్రవరి 1

అమ్మంగిల్లో, మధిర తాలూకా ఆళ్ళపాడు గ్రామంలోవున్న పెద్ద చెరువుకు 50 సంవత్సరాలక్రితం గండిపడి చెరువుకట్ట తూములు చెడిపోయినవి ఈ చెరువు తిరిగి మరమ్మతు చేసినయెడల దానికింద 7 8 వందల యకరాలు మాగాణి సేద్యం అవుతుంది దాని క్రింద ఆళ్ళపాడు, రాయపేట కలకోట మొదలైన గ్రామాల రైతుల పొలాలు వున్నాయి ఈ చెరువును రిపేరు చేయమని అనేకసంవత్సరాలుగా ఆందోళనచేసినప్పటికీ ప్రభుత్వం దాన్ని సర్వే చేయించి ఒక లక్ష రూపాయలు మంజూరు చేసింది కాని తరువాత ఇప్పుడు ఇరిగేషన్ మంత్రిగా వున్న శ్రీ కోలం సీతారెడ్డి (మాజీ మంత్రి) వర్గానికి చెందిన భూస్వాములు చెరువుకట్టలో తమ భూములు పోతాయనేదుద్దేశంతో యీ చెరువు మరమ్మతు ఎనులు జరక్కుండా ఆపుచేశారు

ఈ చెరువుకు మరమ్మతు చేయిస్తే అనేక మంది రైతులు బాగుపడడమేకాకుండా ఆహారోత్పత్తి పెరిగి దేశానికి మేలు కలుగుతుంది కనుక చెరువు మరమ్మతును వెంటనే చేయించాలని మూడు గ్రామాల ప్రజలు తరచుగ జనసమీకరణలు శ్రీ మహమ్మద్ రజబ్ అలీ, తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ తూము ప్రకాశరావు జనవరి 16 వ తేదీన అమ్మంగి జిల్లా కలెక్టర్‌ను కలుసుకొని మహజరు సమర్పించారు

చెరువు మరమ్మతుకు రు 60 వేలు మంజూరు చేయిస్తానని యీ సంవత్సరం మార్చి నెలలోపున పూర్తి అవుతుందని కలెక్టర్ శ్రీ ఆర్ సుదాసారథి వాగ్దానం చేశారు

ఇదేగాక మునేటికి లిఫ్టిరిగేషన్ సౌకర్యాలు ఏర్పాటు చేయిస్తానని నాగులవంచ, నాగిలిగొండ గ్రామాలలో పేద ప్రజలకు ఇండ్లస్థలాలు యిస్తానని కలెక్టరు వాగ్దానంచేశారు

నాగులవంచ గ్రామం నుండి వచ్చిన 3 వందలమంది పేదప్రజలు కలెక్టరుకు మెమొరాండం యిచ్చారు (వి వి)

దేవరకొండ ఆర్. టి సి డిపో ఎంప్లాయీస్ యూనియన్ ఎన్నికలు

దేవరకొండ జనవరి 21

నల్లగొండజిల్లా దేవరకొండ ఆర్ టి సి ఎంప్లాయీస్ యూనియన్ ఎన్నికలు యిటీవల జరిగాయి

శ్రీయుతులు ఎం ఎ ఎం ఖాన్ కార్యదర్శిగా, ఎం. ఎ సత్తార్, సంయుక్త కార్యదర్శిగా, యస్ సులేమాన్ అసిస్టెంట్ కార్యదర్శిగా పి హెచ్ నారాయణ కోశాధికారిగా మరో 7 గురు సభ్యులతో నూతన కార్యవర్గం ఎన్నికైంది

'భారత-సోవియట్ మైత్రిని ఏ శక్తి విడదీయజాలదు'

అమ్మం, ఫిబ్రవరి 1

భారత సోవియట్ మైత్రిని ఏ శక్తి విడదీయలేదని, దాన్ని మరింత దృఢతరం చేసుకోవలసిన అవసరం మైత్రైనా వుందని కామ్రేడ్ శ్రీ కె అప్పయ్యఅన్నారు.

మూడు మాసాలు సోవియట్ యూనియన్‌లో పర్యటించి వచ్చిన అమ్మంగిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుకు అమ్మం ఇస్కూల్ తరపున యిచ్చిన జ్ఞాపికను స్వీకరిస్తూ మాట్లాడుతూ అయన పైవిధంగా అన్నారు

ఎడమ ఇస్కూల్ అధ్యక్షులు శ్రీ నర్సి వెల కోటేశ్వరరావు (అడ్వొకేట్) అధ్యక్షత వహిస్తూ సోవియట్ యూనియన్ కార్మికులు తమ శ్రమను మనకు సాయంచేస్తున్నారన్నారు

కాంగ్రెస్ నాయకులు శ్రీ సామి వేని ఉపేంద్రమ్మ, జిల్లా కేంద్ర గ్రంథాలయ ధర్మకర్త శ్రీ కొదారి అలీ, ప్రముఖ జాతీయవాది శ్రీ రావళ్ళ శంకరయ్య శ్రీ అడపా గోపాలకృష్ణయ్య ఎట్టిన కాంగ్రెస్ నాయకులు శ్రీ పిరపల్లి నరసింహారావు శ్రీ తండ్రి శేషగిరిరావు (అడ్వొకేటు) ప్రసంగించారు

అనంతరం శ్రీ నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలుపుతూ తమ పర్యటనానుభవాలు వివరించారు

చివరలో కాంగ్రెసు నాయకులు శ్రీ కె. జనసనానాయకు వందనసమర్పణలతనంతరం సభలు ప్రసంగ జరిగింది

అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ఉద్యోగులు పుర సమాజులు విద్యార్థులు రైతులు కూలీలు శ్రీ నాగేశ్వరరావును పూలమాలలతో ముంచెత్తారు

ముందుగా మార్క్స్ భవన్‌లో శ్రీ వాసి రెడ్డి వెంకటపతి అధ్యక్షతన జరిగిన కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తల సమావేశంలో శ్రీ నాగేశ్వరరావు మాట్లాడారు.

కొత్తగూడెంలో

ఇదే సందర్భంగా జనవరి 26 వ కొత్తగూడెంలో ఎట్టిన కమ్యూనిస్టు సమితి అధ్యక్షుడు శ్రీ నాగేశ్వరరావుకు సన్మానం చేయడం జరిగింది సభకు శ్రీ దేవదత్తం అధ్యక్షత వహించారు పట్టణంలోని అన్ని ప్రజాసంఘాల తరపున శ్రీ నాగేశ్వరరావుకు పూలమాలలు వేయబడినాయి. సభలో శ్రీయుతులు అళ్ళగడ్డ ప్రభాకరరావు పి కాళేశ్వరరావు ప్రసంగించారు. పోలియట్‌లోని విశేషాలను శ్రీ నాగేశ్వరరావు తెలియజేశారు

శ్రీపూలసుబ్బయ్యకు సన్మానం

మార్కాపురం ఫిబ్రవరి 1

సోవియట్ పర్యటన ముగించుకొనివచ్చిన కమ్యూనిస్టు నాయకులు శ్రీపూల సుబ్బయ్యకు మార్కాపురంలో ఇటీవల సన్మానం జరిగింది

సభకు శ్రీ గఫార్ బేగ్ అధ్యక్షత వహించారు సభలో శ్రీయుతులు కొండారెడ్డి (సమితి అధ్యక్షులు) సుబ్బయ్య (కాం) నాపయ్య (శోషలిస్టు), గోపాలయ్య (జన సంఘ్) రమణ (యువజన నాయకులు), రాజమల్లూదారి (లెక్చరర్), నలి (కాం) చెంచయ్య, డాక్టర్ వెంకటేశ్వర్లు ప్రసంగించారు శ్రీ సుబ్బయ్య ప్రశ్నలకు సమాధానాలు మిచ్చారు

ప్రొద్దుటూరు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

ప్రొద్దుటూరు, జనవరి 21

కడపజిల్లా ప్రొద్దుటూరు బార్ అసోసియేషన్ జనరల్‌బాడీ సమావేశం జనవరి 17 వ తేదీన మధ్యాహ్నం జరిగింది

1974 వ సంవత్సరానికి శ్రీ బి సుబ్బారెడ్డి అసోసియేషన్ అధ్యక్షులుగా శ్రీయుతులు ఎం ఉదయ కుమార్ హరిహరనాథశర్మ కార్యదర్శులుగా ఎన్నికైనారు

పేరెంట్సు అసోసియేషన్ కార్యవర్గం

స్థానిక ప్రభుత్వ ఆర్ట్సుకాలేజీ పేరెంట్సు అసోసియేషన్ ఇటీవలనే కాలేజీఆవరణలో ప్రిన్సిపాల్ శ్రీ ఎ వి రామస్వామినాయుడు అధ్యక్షతన సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నది

అధ్యక్షులుగా శ్రీ జి సత్యత్రేయ, ఉపాధ్యక్షులుగా డాక్టర్ వై ఎ రామమూర్తిరెడ్డి ప్రధాన కార్యదర్శిగా శ్రీ బి సుబ్బారెడ్డి, కోశాధికారిగా శ్రీ రామలింగయ్యశ్రేష్ఠి ఎట్టిన్నంగా వి ప్రముఖులతో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు

కాలేజీ భవనాల నిర్మాణానికి ఉదారంగా డబ్బు కేటాయించవలసిందిగాను రాత్రి కళాశాలను ప్రారంభించవలసిందిగానూ డిగ్రీ క్లాసులలో విద్యార్థుల పెంచవలసిందిగాను ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు (వి వి)

వ్యక్తిగత హింసావాదం పరిష్కారంకాదు

శ్రీ మల్లారెడ్డి ప్రసంగం

నర్సాపురం, ఫిబ్రవరి 1

పెట్టుబడిదారీ విధానాన్ని నాశనం చేయాలనే ఆవేశంలో వ్యక్తిగత హింసావాదాన్ని చేబట్టిన నక్సలైటులు వామపక్ష కార్యక్రమం పనిచ్యుతం కారని ప్రముఖ అధ్యాపకుడు, శ్రీ గట్టిపల్లి మల్లారెడ్డి యిక్కడ జరిగిన ఒక సభలో వివరించారు.

ఈనెల 22 వ తేదీన నర్సాపురం పైలట్ పేటయ్యాలలో శ్రీ పెద్దింటి దీక్షితదాసు అధ్యక్షతన కవులు, రచయితల సభ జరిగింది.

తెలుగువారు భక్తి పేరున జరిగేమోసాలను నిదాహరణగా శ్రీ మల్లారెడ్డి వివరించారు. ప్రజల దాసులుగాదలు, వాటివలన స్వార్థ మూర్ఖాలు కవికలం నుండి తొలగిపోవాలని అన్నారు.

నాయుంత్రంగంపేటకాయలో ప్రిజిక్కినేని వెంకటసుబ్బారావు అధ్యక్షతన జరిగిన ఇదే రంగనభలో కూడా శ్రీ మల్లారెడ్డి ప్రసంగించారు

ఈ కార్యక్రమం ఎట్టిన మార్క్సిస్టు ఎమ్యుకేషన్ సొసైటీ యూనిట్ సమాధ్యక్షుడు అధ్యక్షత నిర్వహించబడింది (వి ఎ)

ప్రకాశంజిల్లాలో ఏడవ తరగతి కామన్ పరీక్షలు

ప్రైవేటు అభ్యర్థులకు సూచన

ఒంగోలు జనవరి 24

ప్రకాశంజిల్లా ఏడవతరగతి కామన్ ఎగ్జామినేషన్స్‌కు హాజరు కావాలనుకునేటటువంటి అభ్యర్థులకు 23-3-74 నుండి 30-3-74 వరకు పరీక్షలు జరుగుతాయి దరఖాస్తు ఫారములు స్కూళ్ళ డివ్యూటీ ఇన్‌స్పెక్టర్లనుండి పొందవచ్చునని పరీక్షకులు రు 10 తో పాటు పూర్తిచేసిన దరఖాస్తు ఫారాలను 25-2-74 నాటికి జిల్లా విద్యాధికారికి చేరునట్లు పంపాలని జిల్లా విద్యాధికారిణి ఇ సత్యావతి ఒక ప్రకటనలో తెలిపారు

సాంఘిక సంక్షేమశాఖ హాస్టల్ ఎంప్లాయీస్ యూనియన్ ఎన్నికలు

అమ్మం ఫిబ్రవరి 1

అమ్మంగిలో సాంఘిక సంక్షేమశాఖ హాస్టల్ ఎంప్లాయీస్ యూనియన్ సర్వసభ్య సమావేశం జనవరి 15 వ తేదీన కొత్తగూడెం బాలికల వసతిగృహంలో జరిగింది నూతన సంవత్సరానికి అధ్యక్షులుగా శ్రీ బి వీరభద్రం, ఉపాధ్యక్షులుగా శ్రీ కె దేవానందమయం కార్యదర్శిగా శ్రీ జి లోకయ్య, సహాయ కార్యదర్శిగా శ్రీ కె ప్రేమానంద్ కోశాధికారిగా శ్రీ డి జాలయ్యతోపాటుగా కన్వీనర్లుగా శ్రీ బి ఆదిత్యాదంలు ఏకగ్రీవంగా ఎన్నికైనారు సమావేశంలో అమ్మారిజిల్లా విస్నూరుల సంఘ అధ్యక్షులు శ్రీ కోలం గుర్రు మూర్తి, ఆంధ్రప్రదేశ్ విలేజ్ వెల్ఫేర్ మెంబర్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎం. అనంతరాములు పాల్గొని మాట్లాడారు

పరువునష్టందావా: నిందితునికి శిక్ష

కాకినాడ కోర్టు తీర్పు

కాకినాడ, ఫిబ్రవరి 1

ప్రస్తుతం కాకినాడ ఎట్టిన కమ్యూనిస్టు కమిటీ సహాయ కార్యదర్శి రిక్షా వర్కర్స్ షాప్ ఎంప్లాయీస్ యూనియన్‌ల అధ్యక్షులు శ్రీ కొప్పర్తి వీరభద్రరావు చేసిన పరువునష్టం దావాలో శ్రీ సేరు హామీహుసేన్ అయనకు రు 2 వేలు చెల్లించాలని దావా పూర్తి ఖర్చులు యివ్వాలని జనవరి 1 న కాకినాడ ఒకటవ అడిషనల్ డిస్ట్రిక్టు మున్సిఫు శ్రీ ఎ రంగారావు తీర్పిచ్చారు

తనపై తప్పుడు ప్రచారం సాగించినందుకుగాను శ్రీవీరభద్రరావు శ్రీ హుస్సేన్‌పై రు 4 వేలకు పరువునష్టం దావా వేశారు

రు. 40 వేల ఆస్తి దగ్ధం

— జువ్వలేరులో

పొదిలి, ఫిబ్రవరి 1

పొదిలి సమితి ఏకయారలోని జువ్వలేరు గ్రామంలో జనవరి 19 వ తేదీ రాత్రి అగ్ని ప్రమాదం సంభవించి 22 ఇండ్లదగ్ధమయ్యాయి. మొత్తం మూడు ఇళ్ళు పూర్తిగా భస్మమైనవి 11 చోటలు అగ్నికి ఆహుతయ్యాయి.

60 బస్తాల జజాలు, 10 బస్తాల పప్పు ధాన్యాలు కాలిపోయాయి. మొత్తం రు. 40 వేల ఆస్తి నష్టమైంది.

పొదిలి తహశీల్దారు శ్రీ కె. రామమూర్తి సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. కాసిరెడ్డి ప్రమాదం జరిగినదోయిటు వెళ్లి బాధితులను పరామర్శించారు.

తాసిల్దారు తుగ్గక్ ఫర్మానా

మెళ్ళమ్ము చెరువ్రక్రింద పంటలకు నష్టం

దేవరకొండ జనవరి 24

నల్లగొండజిల్లా దేవరకొండ తాలూకా కె గొంపరం గ్రామంలోని మెళ్ళమ్ము చెరువు క్రింద 100 ఎకరాలలో రాబీ సాగుకు ఇరిగేషన్‌శాఖ అధికారుల సలహా ప్రకారం రెవిన్యూ యిన్‌స్పెక్టరు అనుమతి యిచ్చారు

కిటో తహసీల్దారు అనవసరంగా జోక్యం చేసుకొని పంపకపేట మూడు దళ్ల గ్రామాలకు చెందిన మరో 72 ఎకరాలలో సాగుకు అనుమతిస్తూనే 5 6 మైళ్ళ దూరంలోగల ఈ గ్రామాల భూములకు చెరువునుండి కాల్వలద్వారా నీరు చేర్చవలసి వుంటుంది ఇందుమూలాన ఈనెల రెండవ వారం మొదలు ఎనిమిదవతేదీ వరకు అదనపు రోజులపాటు చెరువులోని ఆ గ్రామాలకు చేరవేసే ప్రయత్నంజరిగింది రెండుమూడు పాటు పంటలకు సరిపోయే నీరు కాలువలో వ్యర్థమయిపోయింది కానీ నీరు మాత్రం సైగ్రామాల శివార్ల వరకు కూడా పోలేదు

ఇదువంటి అనవసరపని చర్యలకు యిక ముందైనా పాల్పడకుండా చూడాలని జిల్లా కలెక్టరును రైతులు విజ్ఞప్తి చేశారు

'జనోపకారి' ఆవిష్కరణ

కావలి ఫిబ్రవరి 1

జనవరి 15వ తేదీ కావలిలో జనోపకారి అను ఆర్థికాయ పక్ష పత్రికకు ఆంధ్ర వాణీ సంపాదకులు శ్రీ ముక్కామల నాగభూషణం పారంభోత్సవం చేశారు

సభకు వి ఆర్ కాలేజి లెక్చరరు నెల్లూరు జిల్లా మాజీ కాంగ్రెస్ బోపలిస్టు పోరం నాయకులు శ్రీ యం వట్టాల రామిరెడ్డి అధ్యక్షత వహించారు

సభకు ముందు ఎత్తిక సంపాదకుడు, నెల్లూరుజిల్లా యువజనసంఘ సహాయ కార్యదర్శి శ్రీ మస్తాన్ నలికులకు స్వాగతం చెప్పినారు సభకు పట్టణంలోని పలువురు ప్రముఖులు హాజరైనారు

భూమితనఖా బ్యాంకు ఉద్యోగుల ఆందోళన ఉపసంహరణ

హైదరాబాదు, ఫిబ్రవరి 1

ఫిబ్రవరి 12 వ తేదీన అన్ని ప్రైమరీ భూమితనఖా బ్యాంకుల్లో పనిచేసే ఉద్యోగులంతా ఒకరోజు సిరిసన సమ్మె జరపవలసిందిగా జనవరి 19, 20 తేదీల్లో జరిగిన ఆంధ్రప్రదేశ్ బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ కేంద్ర కమిటీ సమావేశం యిచ్చిన పిలుపును ఉపసంహరించుకోవడం జరిగింది

డిమాండ్ల పత్రాన్ని పారిశ్రామిక ట్రిబ్యునల్‌కు పంపాలని ప్రభుత్వం ఈనెల 11 న జి. వో జారీచేసిన దృష్ట్యా ఫిబ్రవరి 12 న తలపెట్టిన ఆందోళన ఉపసంహరించుకోవడం జరిగినట్లు ఫెడరేషన్ కేంద్ర కమిటి తెలుపుతోంది.

చీరాల తాలూకా రైతు సంఘ కార్యవర్గం

చీరాల ఫిబ్రవరి 2

చీరాల తాలూకా రైతుసంఘ కార్యకర్తల కార్యవర్గాన్ని జనవరి 18వ ఇక్కడ జరిగిన సమావేశమైన రైతుసంఘ కార్యకర్తలు ఎన్నుకొన్నారు సమావేశానికి శ్రీ తల్లాగోరిధనము అధ్యక్షత వహించారు జిల్లారైతు సంఘ కార్యదర్శి శ్రీ వాకాటి వెంకటస్వామి ప్రసంగించారు

తరువాత శ్రీ ఆరాధ్యుల రాధాకృష్ణమూర్తి కన్వీనరుగా సభ్యులుగా శ్రీయుతులు కళ్ళగుంట చీరాస్వామి, నాయుడు రామచంద్రారెడ్డి నూతి లక్ష్మయ్య, కొమ్మనబోయిన పోలూరి కటికి సుబ్బారావు, గాజుల సుబ్బారావు ఎన్నికయ్యారు

పరువునష్టందావా: నిందితునికి శిక్ష

కాకినాడ కోర్టు తీర్పు

కాకినాడ, ఫిబ్రవరి 1

ప్రస్తుతం కాకినాడ ఎట్టిన కమ్యూనిస్టు కమిటీ సహాయ కార్యదర్శి రిక్షా వర్కర్స్ షాప్ ఎంప్లాయీస్ యూనియన్‌ల అధ్యక్షులు శ్రీ కొప్పర్తి వీరభద్రరావు చేసిన పరువునష్టం దావాలో శ్రీ సేరు హామీహుసేన్ అయనకు రు 2 వేలు చెల్లించాలని దావా పూర్తి ఖర్చులు యివ్వాలని జనవరి 1 న కాకినాడ ఒకటవ అడిషనల్ డిస్ట్రిక్టు మున్సిఫు శ్రీ ఎ రంగారావు తీర్పిచ్చారు

తనపై తప్పుడు ప్రచారం సాగించినందుకుగాను శ్రీవీరభద్రరావు శ్రీ హుస్సేన్‌పై రు 4 వేలకు పరువునష్టం దావా వేశారు

హరిజనవాడపై పోలీసులు భూస్వామ్యగుండాలదాడి

పల్లమాల గ్రామం బంజరు భూముల నుండి బేదఖళ్ళకు దుష్పయత్నం

కాకినాడ ఫిబ్రవరి 1

చిత్తూరుజిల్లా కాకినాడ తాలూకా పల్లమాల గ్రామం హరిజనవాడపై జనవరి 22 వ తేదీ రాత్ర